క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కేతేపల్లి: మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు తాకుతున్న చెట్ల కొమ్మలను నరికి వేసే కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయం గమనించి తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

మున్సిపల్ కమిషనర్‌కు పలువురి శుభాకాంక్షలు



కమిషనర్ వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నల్లగొండ టూటౌన్: నీలగిరి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కందుకూరి వెంకటేశ్వర్లును శనివారం ప్రజాసంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కిసెన్న శ్రీనివాస్, పెరిక హరిప్రసాద్, పెరిక అంజయ్య, కుడుతాల నాగరాజు, వగ్గు సంతు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



మాలధారులకు అన్నదానం చేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్

కేతేపల్లి: మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం అయ్యప్ప మాలధారులకు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు ఎ. యాదగిరి, ఎ. రవి, సతీష్, గుండు వెంకటేశ్వర్లు, ఎ. మల్లయ్య, అచ్చయ్య, సైదులు, నాగరాజు, మహేష్, నరేష్, జగన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

మర్రిగూడ: మండలంలోని కమ్మగూడ పరిధిలో గల భీమ్లాతండాకు చెందిన రమావత్ బాలు కుమార్తె మేఘన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, మార్నేని ప్రశాంత్, ఉప సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, వార్డు సభ్యుడు శ్రీనునాయక్, సుధీర్‌కుమార్, నాగరాజు, భిక్షం, రమేష్ తదితరులు ఉన్నారు.

వెంకటయ్యకు నివాళి



వెంకటయ్య భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

కేతేపల్లి: మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బయ్యలకూరి వెంకటయ్య(65) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చిన వెంకులు, మాజీ జెడ్పీటీసీ బోళ్ల నర్సింహారెడ్డి తదితరులు వెంకటయ్య ఇంటికి చేరుకుని ఆయన భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి సీహెచ్. లూర్దుమారయ్య, నాయకులు రాజు, భాస్కర్, కర్ర బాలయ్య, శ్రీపతి వెంకన్న, అయ్యన్న తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడంతో ఆటోలపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆటో యజమానులు, డ్రైవర్లకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్ మాదిగ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ప్రభుత్వం భరోసా కల్పించాలని పేర్కొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ: మంత్రి కోమటిరెడ్డి నివాసంలో కేక్ కట్ చేసిన నేతలు



మునుగోడు: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నల్లగొండ: పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీపీ మనిమద్ది సుమన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జూకూరి రమేష్, కరుణాకర్ రెడ్డి, బొజ్జ శంకర్, గడిగ శ్రీనివాస్ హిమబిందు, ఖయ్యూం బేగ్, ఇబ్రహీం, జూలకంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాస్, కన్వీనర్ వంటపాక యాదగిరి, సభ్యులు పందిరి సైదులు, ముస్తఫా, లింగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశ్వర్లు, మక్క నర్సింహ, కొండేటి మహేష్, అంజయ్య, రాంబాబు, రువ్వ కృష్ణ, సందీప్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ నాయకులు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, పార్టీ జిల్లా నాయకుడు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్: పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నేత దైద రవీందర్, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మహిళ విభాగం రాష్ట్ర నాయకురాలు గాజుల సుకన్యశ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నకిరేకల్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో యానాల లింగారెడ్డి, అబ్దుల్లా, ముదుదుడ్ల శ్రీను, మాదాసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకల్లో అల్లి అంజన్‌యాదవ్ తదితరులున్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారంలో నిర్వహించిన సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నాయకులు అన్నెబోయిన సుధాకర్, బండపల్లి కోమరయ్య, గూని వెంకటయ్య, చింత ధనుంజయ్, పాకల సతీష్, నోములు జనార్దన్, గోదల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను నార్కట్‌పల్లి బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమీపంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు: మండలంలోని బంగారిగడ్డలో ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకుడు, ఎంపీటీసీ పల్లె వెంకన్న ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోలు వెంకట్‌రెడ్డి, లింగయ్య, సాపిడి రాములు, భూతరాజు ఆంజనేయులు, ఇర్గి రాజు, పల్లె శ్రీను, సుంకరి శివనారి, బొడ్డు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్‌లో..

కనగల్: సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను శనివారం కనగల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మందడి రాంచంద్రరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, సర్పంచులు నర్సింగ్ సునీతాకృష్ణయ్యగౌడ్, దేప నరేందర్‌రెడ్డి, మెరుగు శివయ్య తదితరులున్నారు.



కేతేపల్లి: ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు కేక్ తినిపిస్తున్న వేముల పుష్ప



కనగల్: మండల కేంద్రంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

కేతేపల్లిలో..

కేతేపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ, స్థానిక సర్పంచ్ జటంగి ముత్తమ్మ, ఇనుపాముల ఎంపీటీసీ బొజ్జ సుందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె. శ్రీనివాస్‌యాదవ్, తదితరులున్నారు.

చిట్యాలలో..

చిట్యాల: సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, ఏనుగు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్: సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కట్టంగూర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, ఎంపీటీసీ మాద యాదగిరి, పాలడుగు హరికృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, బొడ్డుపల్లి సైదులు తదితరులు ఉన్నారు.

తిప్పర్తి మండలంలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెంలో సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, లోడంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్, వెన్నమనేని రవీందర్‌రావు, రాందాసు శ్రీనివాస్, మేతరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో..

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండల కేంద్రంలో సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా శనివారం కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దండు యాదగిరిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రావుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భీమగాని మల్లేశం, నామని బుచ్చయ్య, చెరుపల్లి అంజనేయులు, పగిళ్ల ఆది తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



శాలిగౌరారం మండల కేంద్రంలో..



గట్టుప్పల్ మండల కేంద్రంలో..



కట్టంగూర్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చండూరు: బంగారిగడ్డలో..



రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో..



మర్రిగూడ మండలంలో..



నల్లగొండ టౌన్: కేక్ కట్ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన దైద రవీందర్



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దైద రవీందర్

నకిరేకల్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో టీపీసీసీ నేత దైద రవీందర్ కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖలు కేటాయించడం పట్ల దైద రవీందర్ సంతోషం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే వీరేశంకు ఘన స్వాగతం



చిట్యాలలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల: నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం శనివారం అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయన చిట్యాలకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, ఇబ్రహీం, పాల శివ, రెముడాల మధు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా నర్సింహ



నర్సింహ, అధ్యక్షుడు



మురళి, ప్రధాన కార్యదర్శి

మునుగోడు: పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా మునుగోడు మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన గొడ్డటి నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మునుగోడులో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శిగా మిర్యాల మురళి, గౌరవ అధ్యక్షుడిగా కల్లూరి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కాసాని కాశీరాం, ఆర్థిక కార్యదర్శిగా గడ్డం వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా పట్టేటి సైదులు, మహిళా కార్యదర్శులుగా జోర్రిగల ధనలక్ష్మి, ఐతరాజు రేణుక, కార్యదర్శులుగా బొప్పని నర్సింహ, నాంపల్లి విద్యాసాగర్, బోయపల్లి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

మర్రిగూడ: మండల పరిధిలోని కుదాబక్షపల్లి గ్రామ పంచాయతీ 4వ వార్డులో గ్రామ పంచాయతీ నిధులు రెండు లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం గ్రామ సర్పంచ్ ఆంబోతు సుధాకర్‌నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మైలారపు పార్వతమ్మగిరీష్, వార్డు సభ్యులు మహమ్మద్ జావిద్, పల్లె మహేందర్, ఆంబోతు లక్ష్మణ్, కారింగు యాదమ్మ, మాదగోని శేఖరయ్య, వంగాల కొండల్‌రెడ్డి, గండు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం



కట్టంగూర్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



నార్కట్‌పల్లి బస్టాండ్‌లో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శనివారం కట్టంగూర్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి హైదరాబాద్ నుంచి నకిరేకల్ వెళ్తున్న ఆయనను కట్టంగూర్‌లో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలతో కలిసి ఎమ్మెల్యే ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, ఎంపీటీసీ మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, ఎంపీటీసీ వల్లపు నాగలక్ష్మి, ఐతగోని ఝాన్సీ, మాద పద్మ, మిట్టపల్లి శివ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శనివారం నార్కట్‌పల్లి డిపో వద్ద నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. బస్సులో కూర్చొని నకిరేకల్‌కు బయల్దేరారు. అంతకుముందు నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వెంకటమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, సర్పంచులు దూదిమెట్ల స్రవంతి, నరేందర్‌రెడ్డి, మల్లేశం, చంద్రశేఖర్, శంకర్, రాజు, సౌమ్య, ఎంపీటీసీలు పాశం శ్రీనివాస్‌రెడ్డి, కలమ్మ, కొలను లక్ష్మమ్మ, సట్టు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో బస్టాండ్‌లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న ఆరెగూడెం వాసి ఉమారాణి

హయత్‌నగర్‌లో ప్రారంభించిన ఆరెగూడెం వాసి..

చిట్యాల: మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామ పంచాయతీకి చెందిన సాపిడి ఉమారాణి హైదరాబాద్‌లో బంధువుల ఇంటికి వెళ్లి శనివారం సొంతూరుకు తిరుగు ప్రయాణమయ్యింది. ఈ క్రమంలో ఆమె హయత్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌కు రాగా.. అక్కడ ఆర్టీసీ అధికారులు ఆమె చేత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభింపజేశారు. దీంతో ఆమె మాట్లాడుతూ.. ఈ పథకాన్ని ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా మహిళలకు బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించటం బాగుందన్నారు.

రోడ్డంతా గుంతలమయం

- మూసీ కాల్వ నుంచి గుడివాడ గ్రామం వరకు బీటీ రోడ్డు లేక ఇబ్బందులు
- ప్రమాదాల బారిన పడుతున్న గ్రామస్తులు



బురదమయంగా మారిన గుడివాడ-కొత్తపేట రోడ్డు (ఫైల్)

కేతేపల్లి: మండల కేంద్రం నుంచి కాసనగోడు వెళ్లే దారిలో మూసీ కాల్వ నుంచి గుడివాడ గ్రామం వరకు గల రహదారి గుంతలమయంగా మారింది. గుడివాడ నుంచి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు, కొత్తపేట, కేతేపల్లి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఈ దారి గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో పాటు ఈ మార్గంలోనే రైతు వేదిక, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములు ఉన్నాయి. దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఉన్న ఈ మట్టి రోడ్డు వర్షాకాలంలో బురదమయంగా మారుతుంది. రోడ్డుపై ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు నిలుస్తోంది. ఈ దారి గుండా ఆటోలు, ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటేనే జంకుతున్నారు. గుంతల రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో వాహనదారులు కిందపడి గాయాలపాలతున్నారు. ఈ దారి సక్రమంగా లేకపోవటంతో వివిధ పనుల నిమిత్తం నిత్యం గుడివాడ నుంచి కేతేపల్లి మండల కేంద్రానికి వచ్చేవారు అదనంగా ఐదు కిలోమీటర్లు ప్రయాణించి కొర్లపహాడ్ మీదుగా రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో ప్రయాణ దూరం పెరగటంతో సమయం వృథా అవుతుంది.

ప్రతిపాదనలు పంపించాం

గుడివాడ నుంచి మూసీ కాల్వ వరకు గల మట్టి రోడ్డుపై బీటీ రోడ్డు నిర్మించేందుకు గతంలోనే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినా ప్రభుత్వం నుంచి ఇంకా నిధులు మంజూరు కాలేదు. నిధులు మంజూరైన వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపడతాం. – సంపత్, పీఆర్ ఏఈ

నిధులు మంజూరు చేయాలి



గుడివాడ నుంచి మూసీ కాల్వ వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి. వర్షం వచ్చినప్పుడు ఈ దారిపై ప్రయాణించాలంటేనే భయమేస్తోంది. బైక్‌లు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. – రాచకొండ గోపి, గుడివాడ

బీటీ రోడ్డు నిర్మించాలి



రోడ్డంతా గుంతలు పడి నడవటానికి సైతం ఇబ్బందిగా మారింది. రాత్రివేళ ఈ రోడ్డు గుండా వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుపై గుంతలను పూడ్చి కొత్తగా బీటీ రోడ్డు నిర్మించాలి. – ఏపూరి జగన్నాథం, గుడివాడ

ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని గుడివాడ గ్రామస్తులు వాపోతున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో అధికారులు స్పందించి త్వరగా బీటీ రోడు వేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



బస్సు ఎక్కుతున్న సర్పంచ్ లక్ష్మీప్రసన్న

మర్రిగూడ: తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని మర్రిగూడ మండలంలోని మేటిచందాపురం సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న అన్నారు. శనివారం ఈ పథకం ప్రారంభమైన సందర్భంగా గ్రామానికి వచ్చిన ఇబ్రహీంపట్నం డిపోకు చెందిన బస్సులో ఆమె గ్రామస్తులతో కలిసి ఉచితంగా ప్రయాణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఏర్పుల దుర్గమ్మ, యాదయ్య, లక్ష్మమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా జానారెడ్డి



జానారెడ్డి

పెద్దవూర: ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పెద్దవూర మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన డాక్టర్ నక్కల జానారెడ్డి వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన ఏబీవీపీ 42వ రాష్ట్ర మహాసభల్లో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు శనివారం జానారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.